REG. No. M. 2185 REG No N 45

The First Telugu Bi-weekly in Andra Desa, The only Telugu News Paper for H. E H The Nizam's Dominions.

గోలకొండపత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కన్

GOLAKONDA PATRIKA HYDERABAD Dn

సం పుటము ౫ } ప్రమోదూతనామ సంవత్సర పుష్య బ॥ ౭ శనివారము 10-1-31 { సంచిక ౬౬

తెనుగు మంత్రములు

సంస్కృత మంత్రములను తర్జుమా చేయవలయును.

మంత్రముల శక్తియంతయు వాని నుపయోగించువారి విశ్వాసముపై నుండును.
తెనుగులో సహితము బాగుగ రమ్యముగ నుండునట్లు తర్జుమాచేసినట్లైన నేమియు లోపముండదు.

బౌద్ధులు తమ మతగ్రంథముల నాకాలమునాటి దేశభాషయగు పాలీలో వ్రాసినారు.
అందువలన బౌద్ధమతము వ్యాపించిపోయెను. తర్జుమా భాషలోనే కర్మలు చేయుట ముఖ్యము.

సంస్కృతములోనుండు ఉత్తమ మంత్రముల అర్థము పండితులకు సహితము అర్థము కానప్పుడు
మనకేమి లాభము గలదు. వేదార్థము తెలియకుండ వేదమంత్రముల జపించినవానిని
ఋషులు శపించియున్నారు.

(చిత్రగుప్తుడు)

సంస్కృతము చచ్చినభాష (Dead language) అయిపోయినది. అందులో నేమున్నదో హిందువులలో నూటికి ౯౯ మందికి తెలియనే తెలియదు. ౨౦ యేండ్ల క్రిందట ఫ్రాన్సుదేశము నుండి నొక సంస్కృతవేత్త మన దేశమును జూడ వచ్చి కలకత్తాలోని పండితులతో సంస్కృతముతో మాట్లాడగా నందఱును బిక్క మొగములు వేసుకొని దేవలోకము తట్టిచూడ దొడగిరట. అప్పుడు పండిత్ అజీముల్లా అనువారు మహమ్మదీయులైనను సంస్కృతములో గొప్ప పాండిత్యము సంపాదించి పండిత బిరుదమును పొందినవారు ఆ ఫరంగీ పండితునితో ధారాళముగా మాట్లాడి పండితుల గౌరవము నిలిపినని నేను ౧౦ యేండ్ల క్రిందట పత్రికలలో చదివి యుంటిని సంస్కృత కథయింత వరకు దిగినది.

మన ఆచారములలో పుట్టినది మొదలుకొని చచ్చువరకు కర్మలుచేయుట ముఖ్యమైనది. పెండ్లి చేసికొనిన సంస్కృత మంత్రములతోడనే చేసికొందుము. నిషేక ముహూర్తము చేసికొనిన సంస్కృతము తోడనే చేసికొందుము. మనము చచ్చిపోయిన వారికిని సంస్కృతము తోడనే పిండములు పెట్టుదుము. నిత్యమును మొదట తెల్లవారగానే కొనిన మంత్రములు చదువుదుము. నిత్యము దేవునిపూజించిన సంస్కృతము తోడనే పూజింతుము. ఇదంతయు మనము చదువు మంత్రముల అర్థము మనకు తెలిసిన సార్థకముండును. కాని పౌరోహితులే అన్నియు చదువు కొందురు. పెండ్లిలో మంగళసూత్రము పెండ్లి కూతురకు కొన్ని వేళలలో పౌరోహితులే కట్టుదురు. పెండ్లిలో వాగ్దత్తములు 'నాశిచరామి' ఇత్యాదు లుండును. అవియు పౌరోహితులే చెప్పుదురు. నిషేక ముహూర్తపు మంత్రములను పౌరోహితులే చదువుదురు. అనేక బ్రాహ్మణేతరుల యిండ్లలో నటీనట పురాణోక్త పద్ధతిగా కర్మలు చేయించుట మొదలైనది. కాని పామరజనులకు సంస్కృతము రానందున నొక్కొక్కప్పుడు ఒకటిచెప్పిన ఒకటి చేయుదురు ఒక పెండ్లిలో కన్యాదాన మైన నిక్కాన్లు గడిగిన తర్వాత పౌరోహితుడు "ప్రోక్షించు" కొనుము అని చెప్పగా నామాను ఆపీటని దోసిలికెత్తి చల్లగా తాగి వేసెను ఒక దినములో నిట్లు పౌరోహితునికి శ్రాద్ధము పెట్టువానికిని సంభాషణ జరిగెను.

పౌరో. — అయ్యా — ఆచమనము చేయవయ్యా—

శ్రాద్ధము పెట్టువాడు — ఎంతచెయ్యవలెనయ్యా

పౌరో: — అల్పాచమనము చేయుము

శ్రాద్ధ — ఇక్కడనే చెయ్యవలెనా — దాపుకుపోయి చేసివత్తునా

పౌరో. — ఇక్కడనే చెయ్యవలెనండీ!

అంతట శ్రాద్ధము పెట్టునాతడు మూత్రము చేయ సంసిద్ధుడాయెను. "అల్పాచమానము" అను పదమును నెవ్వరో చెప్పగా నితడువినియుండెను. కొంచములో పొరపాటు పడెను. ఈప్రకారముగా మన కర్మలు హాస్యాస్పద మగుచున్నవి. కావున నా సూచనయే మనము దేశభాషలో సంస్కృత మంత్రములను తర్జుమా చేయవలెను. అట్లు చేసినట్లైన ప్రతివానికిని ధర్మబోధ యగును. ఎక్కువ లాభము జరుగును.

అయితే యీ ప్రకారము వ్రాయుట వలన మా సోదరుల నేకులు కోప పూరితు లగుదురు. కాని నెమ్మదిగా నాలోచించుటకు అవసరము. సంస్కృతములో ఋషులు వ్రాసినారు. వారు తమ పదముల జోడింపులో నొక విధమగు శక్తిని పెట్టినారు. బీజాక్షరముల నుంచినారు అని ఆక్షేపింపవచ్చును. మంత్రముల శక్తియంతయు వాని నుపయోగించువారి విశ్వాసముపై నుండును. కావున

(మూడవపేజి చూడుడు)

(౨వ పేజీనుండి తరువాయి)

మన తెనుగులో సహితము బాగుగా రమ్యముగా నుండునట్లు తర్జుమా చేసినట్లైన నేమియు లోప ముండదు

ఈ ప్రకారముగా చెవ్వరును చేయుటలేదు అనియు సాక్షేపించ వచ్చును. కావున అదియు నిరాధారమే. బౌద్ధులు తమ ధర్మ గ్రంధములను నాకాలమందలి దేశభాషయగు పాలీలో వ్రాసినారు. అందువలన బౌద్ధమత వ్యాప్తి తగ్గుటకు మారుగా నంతటను వ్యాపించి పోయెను. ఇంతియుగాక క్రైస్తవులు తమ వేదమును బైబిల్ గ్రంథమును ప్రపంచ భాషలన్నిటిలో తర్జుమా చేసినారు. మొదలు బైబిలు హీబ్రూభాషలో వ్రాసిరి. ఇప్పుడు దాని జాడయేలేదు. తర్వాతనది గ్రీకుభాషలో వ్రాయ బడెను. దానినుండి తర్వాత లాటిన్ భాషలో వ్రాసిరి. తర్వాత యూరోపు భాషలలో వ్రాసిరి. ఇప్పుడు తెలుగు, అరవము, చీనా మున్నగు భాషలలో కూడ వ్రాసి యున్నారు.

ఆలెక్కకు మన వేదముకూడ ఇంగ్లీషులో వ్రాసినారు. తెనుగులో వ్రాసినారు, హిందీమున్నగు భాషలలో తర్జుమా చేసినారు. అన వచ్చును. కేవలము తర్జుమా చేయుటయే కాదు, ఎల్ల కార్యము లందును తర్జుమా భాషలోనే కర్మలు చేయుట మాత్రము, అన్లోబైబిలులను చేయుచున్నారు. ఇంగ్లీషువారు తమ గాయత్రిని నిట్లు తమభాషలో జపింతురు.

"వైకుంఠము లో నుండేటి ఓనాయనా మాకు దినమూ రొట్టెముక్కన్న ఇయ్యుమూ"

"Our Father in Heaven give us our daily bread"

ఇంగ్లీషువారును, క్రైస్తవులును నేవిధము గా తమ వేదముల మంత్రములను స్వభాషలలోనికి మార్చి లాభము పొందినారో మనమును అప్రకారమేల లాభము పొందరాదు? సంస్కృతములో నుండు ఉత్తమ మంత్రముల అర్థము సామాన్య జనులమాట అట్లుండ పండితులకుసహితము అర్థము కా నప్పుడు మనకు ఏమిలాభము. అందువలననే మన జనులకు హిందువు అనిననేమో! ఆర్యుడు అనిననేమో గాయత్రి అనిననేమో తద్దినము అనిన నేమో దానిమీక ముహూర్త మనిననేమో తెలియకుండనయి పోయినది. అనేకులు గాయత్రి జపించెదరు. అట్లు జపించువారిలో కనిష్టము సగముమందికైన దాని యర్థము తెలియదని చెప్పగలను. అట్లు వేదార్థము తెలియకుండ వేదమంత్రముల జపించినవారిని యాస్కుల వారిట్లు శపించినారు.

"స్థాణురయం భారహారకిలా భూత్
యోధీ త్య వేదంనవిజానాతి యోర్థం"

అనగా వేదార్థము తెలియక వేదముజదువువారు స్థాణువులు, భూమికి భారభూతులు. ఇంకొక ఋషియిట్లు సెలవిచ్చినారు.

శ్లో॥ యథా పశుర్భారవాహో
న తస్యభజ తేఫలమ్।
ద్విజస్తథార్థానభిజ్ఞో।
న వేద ఫలమశ్నుతే॥

అనగా పశువు మూటలు మోయునేగాని వానిలో నేమున్నదో యెరుగదు. అటులే విప్రుడు వేదమున కర్థ మెరుగకున్న నగును.

ఇట్లు పెద్దలు అర్థము తెలియని మంత్రపాఠకులను నిరసించినారు కావున నేను ఆంధ్రులకును, హిందువులకును సూచించుటయేమన ? నిష్టము షోడశ కర్మల సంబంధమగు మంత్రములను, వ్రతముల సంబంధమగు మంత్రములను ఆంధ్రభాషలో మంచి పదములతో గూర్పించి పఠించి కర్మలుచేసి కొందురుగాక. ఈకార్యము కష్టసాధ్యముకాని అనేక బ్రాహ్మణులును తదితరులును మనయాంధ్ర దేశమందు గొప్ప పాండిత్యమును సంపాదించి ఉభయభాషా ప్రవీణులుగా నున్నారు. అట్టివారీ పనికి బూనికొని ఆంధ్రులను కృత కృత్యులనుగా జేయుదురు గాక!

గాంధీజీ ఆరోగ్యము

సత్యాగ్రహ ఖైదీల గూర్చి వారి సూచనలు

గాంధి మహాత్మునకు మంచి ఆరోగ్యముగ నున్నటులును యిప్పుడు 1½ పౌనులు బరువు హెచ్చినట్లును మీరాబెను గారికి (స్లేడకన్య) వ్రాసెను ప్రతిదినము రెండుగంటల సేపు నిలచి యుండి యొలక్ట్రీ పైవకుకును.

తరగతి విభజనము చేయరాదు

జెయిళ్లలో సత్యాగ్రహఖైదీలు యెట్లుండవలసినదియు గాంధిగారు తెలిపిన విషయమును, జెయిలులో వారి సహచరులుగ నుండిన కాకా కలేల్కరుగారు యీదిగువరీతి దెలిపిరి. సత్యాగ్రహి ప్రతివారియొక్క శాసనోల్లంఘన నిధి (భుర్వి (ప్రతి కూల్యము కోర్టులో శిక్ష విధింపబడి జెయిలులో.కి పోగానె మాయమవలెనని సత్యాగ్రహులందరు గుర్తింప వలసినదిగ గాంధిగారు దెలిపిరి సత్యాగ్రహి జెయిలు నియమములను ఉల్లంఘించరాదు తప్పింపుకొనుటకు గాని అధికారులపై కుట్రపన్నుటకుగాని యత్నింపక జెయిలు నిబంధనలన్నిటికి బద్ధుడై యుండవలెను. సత్యాగ్రహిమిత వ్యయములవరుచు కొనవలెను

జెయిళ్లలో ప్రస్తుతతరగతి విభజనము దుష్టపద్ధతి యనియు దేశారాధకులకు అది నీతి బాహ్యమనియు గాంధిగారు దలంచుచున్నారు విద్యాధనము సాంఘికొన్నత్యముల బట్టితరగోసంగ బడుప్రత్యేక సౌకర్యములను ఖైదీలు నిరాకరించవలెను సామాన్య ఖైదీల ను, శాసనోల్లంఘన

మొహర్ప్పవారికి గలభేదమును నాగరిక ప్రభుత్వము గుర్తించవలసి యుండును శాసనోల్లంఘన మొహర్ప్ప వారి నేరములో నీతిబాహ్యమైన దేదియు లేను వారిని యుద్ధములో పట్టు బడిన ఖైదీలుగ జూడవలెను మామూలు భోజన మొసగుము అవసరమయినచో ఆరోగ్య . కొరకై ప్రత్యేక పదార్థములు తెప్పించుకొనుటకను మతించవలెను. చదువుటకు వ్రాయుటకు సౌకర్యము లొసంగవలెను బంధువుల చూడనిచ్చుటలో ప్రభుత్వము వారు ఉదారస్వభావులై వర్తింపవలెను

సత్యాగ్రహిఖైదీలందరు నూలువడుకుటకును ప్రత్తియేకుటకును సౌకర్యములను కోరుటకు హక్కుగలదని గాంధిగారు అభిప్రాయపడుచున్నారు ఈవిషయమున అన్ని జెయిళ్లలో ఒకేమాదిరిగ లేనందున విచారించుచున్నారు కొన్నింటిలో యిట్టిసౌకర్యముల నొసగుచున్నారు కొన్నింటిలో నొసగలేదు ఖైదీలు ధైర్యము కలిగియుండవలెననియు అత్యాచారములు దౌర్జన్యము జరిగినపుడు నిరసనము దెలుపవలెననియు గాంధిగారు దలంచుచున్నారు.

స్వదేశీయే స్వరాజ్యము

కట్టమంచి రామలింగారెడ్డిగారి ప్రబోధము

జాతిమాన్యమైనట్లు స్వదేశీకూడ జనసామాన్యమందరును అవలంబించదగిన పరమ ధర్మమై యున్నది. మన దేశమునకీరెండును ప్రాణతుల్యములు. ఉద్యోగములను వాంఛించి స్వదేశిని వీడుట దేశమునకనర్థదాయకము

ఆర్థిక పరాధీనతయు, రాజకీయ పరాధీనతయు తొలగుటకు ప్రజలకు ధైర్యమును, ఐకమత్యమును, త్యాగ నిరతియును, అవసరము. గాంధీమహాత్ముడు మన రాజకీయములను స్వదేశీ భావములను మార్చివేసెను.

సర్వమానవులకును, పశువులకును, అవసరమగు ఉప్పువంటి వస్తువు దేశప్రభుత్వవశమునందుండవలెనగాని లాభాపేక్షాపరుల వశమునను నుండ మంచిదికాదు ఆంగ్లదేశములో ఉచితముగ భోజనమిచ్చుపద్ధతులనాలోచించుచు దగ హిందూస్థానములో ఉచితముగ ఉప్పునిచ్చుట యెందుకుండరాదు?

రాజకీయాధికారములేనిది ఆర్థిక స్వాతంత్ర్యము కలుగజాలదు

స్వదేశీయన నేమి?

ఆర్థిక విషయములలో దేశాభిమానము గలిగియుండుట స్వదేశీ యనబడును దేశాభిమానము వ్యాపారికి లాభాపేక్ష మరియొక నదిగాని కొంత కర్తవ్యముగూడ నై యున్నది ఇది కాలమునకు స్వదేశీ మనకు నేర్పు చున్నది. దేశ సౌభాగ్యము నను దేశాభివృద్ధికని అవసరమగు నిమిత్త పరిస్థితుల నేర్పరచుటకిది వివేకయుతమగు వాంఛ గా నై యున్నది కావున జాతీయతవలెనే ఇది ప్రజాసామాన్య మందరికిని యవలంబనీయమగు పరమధర్మమై యున్నది మన దేశమునకీరెండును ప్రాణతుల్యములు మంచి పద్ధతిమీద స్వదేశీని ప్రోత్సహించి, అవలంబించుచో దేశక్షేమకరమగును స్వీయలాభములకైగాని, ఉద్యోగముల వాంఛించిగాని స్వదేశిని విడిచిపెట్టిన దేశమునకు అత్యంత అనర్థదాయకముగా పరిణమించును.

ధైర్యము త్యాగనిరతి

ఇదివరకు మనకిదివరకు [illegible] ప్రయత్నములవలన గాని పుట్టని వింతలేని ఇట్టి ప్రత్యేక పరిస్థితులన్నియు తాత్కాలికముగా కష్టములు కలుగచేయునవై యున్నవి ఈ కష్టములకు భయపడి పిరికివారలు స్వలాభముకై పరులను ప్రయత్నములు చేయవచ్చును ప్రజలకు కొంత ధైర్యమును ఐకమత్యము త్యాగనిరతియు నుండవలెను గాని ఆర్థిక పరాధీనతయు రాజకీయ పరాధీనతయు తొలగిపోవు కావున నేను యీ రెండు విషయములు ఒక్క వైపు నన్ను నేను ఒక్క రెండును భయములను చెప్పుచున్నాను ఈ సిద్ధాంతమే మనకు గా దేశ మొత్తము యొక్క సౌభాగ్యమునకై తాత్కాలిక స్వలాభములను, సంఘ బాధలను నిరోధించుట సరియగు రాజకీయాభివృద్ధికివలె సరియగు ఆర్థికాభివృద్ధికి గూడ త్యాగము ముఖ్యము

మన ప్రస్తుతస్థితిలో స్వదేశీలోగూడ మనము కొంత త్యాగము చేయవలసియున్నది స్వదేశీ యవలంబించుటచేత సుఖము గూడ కొంత తగ్గిపోవచ్చును కాని ప్రస్తుత దుర్దశలో నుండి బయటపడి భావికాలమున సౌభాగ్యవంతులమై యుండవలెననినచో యీ నష్టమును మనము భరింపవలెను

దేశమునందు కలిగిన మార్పులు

గాంధి మహాత్ముడు మన రాజకీయములను, స్వదేశీ భావములను గూడ మార్చివేసెను ఇప్పుడుగూడ మితవాదుల రాజకీయములు పూర్వమువలెనే యున్నవి కాని దేశములో గొప్ప మార్పు కలిగి, రాజకీయములలోని మంచి బాగుగా ప్రకటింపబడుచున్నది జాతీయత, ప్రజల హక్కులు, స్వాతంత్ర్యము ప్రజాసామాన్యముయొక్క క్షేమము, ప్రధాన స్థానము నాక్రమించుచున్నవి రాజకీయములలో నీమార్పులెట్లు గలుగుచున్న పద్ధతులలో గూడ మార్పు కలిగినది రాజకీయము లిదివరకు కొద్దిమంది యొక్క హస్తములనుండి వదలిపోయి వి విద్యార్థికులగూడ యుప్పు

నే జాతీయోద్యమమునందు చాల సంతోషమునకు మాట నిజమే గాని ఏ ఉద్యమము నాయకుల గాని, ఉద్యమము మనదు మూలించదు గాని దేశ ప్రస్తుతోద్యమమునకు మహాత్ముడు దేశమున మహాత్ముడు మూలకందము కార్మికసంఘము సిద్ధాంతము, ట్రేడ్ యూనియనులు పలుకు బడి వృద్ధి యగుచుండుట, కర్షకుల ప్రబోధము యిదివరకు సేవకులుగా నుండి ఉద్యమమునందు పాల్గొని కర్తలు యీ ఉద్యమమునందు చేరుట, యిన్నియు నూతనోద్యమము యొక్క బలమును ప్రకటింపజేయుచున్నవి వీనితో బాటు స్వదేశీగూడ మార్పుల నొందినది ప్రస్తుతపు స్వదేశీ చాల విశాలమైనది భారతదేశ పరిస్థితులకు తగిన పరిశ్రమలను ప్రోత్సహింపవలెను ప్రారంభింపవలెను పెద్ద ఫ్యాక్టరీలుగూడ అవసరమేయని యొప్పుకొనుచు బడ్జెట్లు లాభపడునట్టి గాని కుటీర పరిశ్రమలను ప్రోత్సహించుచున్నది ఇప్పటి ఉద్యమము జనసామాన్యమునకు కొదరకు కావలసినదిగాని కొద్దిమంది ధనవంతులకు మాత్రమె కావలసినది కాదు

ఉప్పు పన్ను అనవసరము

వస్తువులను ఉత్పత్తి చేయుటకును ఆ వస్తువులు అమ్ముటకును మాత్రమే గాక గాంధి మహాత్ముని స్వదేశి తినువస్తువులతో గూడ సంబంధించియున్నది దేశమునకు అపాయకరమగు మద్యము వంటి వస్తుసేవనము గాంధిగారి ఉద్యమము ప్రతిఘటించుచున్నది ఉప్పుపన్ను రద్దవది, దేశములో నందరు పిల్లలు పెద్దలు ఆరోగ్యవంతులు అనారోగ్యవంతులు పశువులకుగూడ ఉప్పు అవసరమై యున్నది ఇట్టి వస్తువు దేశ ప్రభుత్వమువశమందుండవలెను గాని లాభాపేక్షాపరుల వశమున నుండుట మంచిదికాదు ఈ ఉప్పుపైన లాభము వేసికొనక ప్రభుత్వమువారు అమ్మవలెను. ఈ పన్ను లేకపోయిన ప్రజలెవ్వరు ప్రభుత్వమువారికి పన్ను లివ్వరని కొందరొక వాదమును చెప్పుచున్నారు. ప్రజలు ఈ పన్ను నివ్వలేనంత బీదవారైనచో అసలు పన్నే అవసరము లేదని ఆ వాదమునకు ప్రత్యుత్తరమును చెప్పుదును. ఆంగ్లదేశములో ఉచితముగా భోజనమిచ్చు పద్ధతుల నాలోచించుచుండగా భారతదేశములో ఉచితముగా ఉప్పు నిచ్చుట యెందుకుండరాదు?

విదేశవస్తు బహిష్కరణము

స్వదేశీకిని విదేశ వస్తు బహిష్కరణమునకును ముఖ్యముగా ఆంగ్ల వస్తు బహిష్కరణమునకును సంబంధమేమి? బహిష్కరణకు రెండు కారణములున్నవి ఆర్థికము రాజకీయము ఆర్థికముగా నాలోచించినచో దేశ ద్రవ్యమును విదేశములకు పంపకుండా యిచ్చటనే యుంచి మనదేశముయొక్క అభివృద్ధికిని కూడబెట్టుట ఉపయోగపడునని కొందరు ఆర్థిక శాస్త్రవేత్తలు తలంచిరి దేశములో ఉత్పన్నమయిన ద్రవ్యమునంతయు యిచ్చటనే ఖర్చుపెట్టక మునుపు వే

యుంచుట ఆవసరము ఎలయితే దేశీవస్తువులను పనికొనవలెనో ఆ ధనము మన దేశములోనే యుండునట్లు విదేశ వస్తు బహిష్కరణము పేరుగా నెంచుటకు వీలుపడెనో వరుసగా ఇప్పటి అన్ని దేశములు ఏదో విధముగా ఈ బహిష్కరణమును అవలంబించుచున్నవి రక్షణ విధానమేమి? ప్రాటెక్షను ఇది యొక విధమయిన బహిష్కరణము గాదా? ఒక దేశ ప్రభుత్వము యితర దేశములయొక్క సరకులను బహిష్కరింపలేనందున ప్రాటెక్షను అవలంబించుచున్నది భారతదేశమునకు ఆర్థికమగు అధికారము వచ్చినపుడు ఇట్టి విధానమును అవలంబింపశక్తి కలుగును, విదేశ వస్తు బహిష్కరణమువలన పొందబోయి చాల లాభపడిన గొప్ప పారిశ్రామికులు రక్షణపద్ధతియు నవలంబించిరి ఇందుకు త్యాగము అవసరమని వారు కూడ ఒప్పుకొనుచున్నారు రక్షణ విధానము వలనగూడ త్యాగము అవసరమేగదా రాజకీయ సాధనముగా గూడ బహిష్కరణము ప్రయోగింపబడుచున్నది, బోయరు యుద్ధసమయమున చైనావారి సరకులను వారి సరకులను బహిష్కరించెదమని ఇంగ్లీషువారు బెదరించిరి చీనావారు జపానువారి మీద యీ ఆయుధమును ప్రయోగించిరి మహాత్మా గాంధిగారు మనకు యీ సాధనమును రాజకీయ ప్రయోజనముకై యెందుకు ప్రయోగింపరాదో నాకు బోధపడుటలేదు, కష్టములను తొలగించిన గొప్ప సత్యయుగము యిచ్చినందని ఆంగ్లదేశములో నొప్పుకొనిన యొక సిద్ధాంతము కలదు. బహిష్కరణ విధానము సత్యయుగమును నిరాకరించుటకు జోలి దేని? స్వదేశీ వలన సర్వము సమకూరునని చెప్పువారు కొందరున్నారు ప్రచారము చేయువారలకు యిది సహజ స్వదేశీయే స్వరాజ్యమని ఇద్దరే స్వరాజ్యము వరకును నడపే స్వదేశీ బహిష్కరణాయుధము [illegible] కాని అధికారము మనయొద్దనున్నప్పుడు మాత్రమే [illegible] అర్థకమగు అధికారము మనకు సరియగు అధికారము మనకు లేదు బ్యాంకులు మున్నగువానిపై అధికారము మనయొద్దనున్న గాని యొక్క లాభముండదు కావలసిన రాజకీయాధికారము లేనిది మనక్షేమమునకవి వినియోగపడవు

ప్రజల కర్తవ్యము

స్వదేశీ వస్తువులను ప్రోత్సహించుటయు విదేశీవస్తువుల బహిష్కరణము గావించుటయు ఉత్తరదేశస్థులు ప్రజలు కొంతవరకు ముమ్మరముగా కృషి సల్పుచున్నారు ఉత్తమ పంటి సదస్సులవలెను స్త్రీలు అనేక కష్టములకోర్చి పూర్వాచారములను లెక్కచేయక ప్రచారము గావించి అత్యద్భుతకరమగు విధముగ గాంధిగారి యుద్యమములు గూడ ఉద్యమమునకు నెంతయో ఉపకరించుచున్నవి స్త్రీలు పాల్గొనుట చేయుచున్నారు ఇంటింటికి తిరిగి స్వదేశీ వస్తువులు అమ్మబడుచున్నవి ప్రతిచోట స్వదేశీ పవర్తనములు జరుపబడుచున్నవి స్వదేశీ వస్తువులు దొరకు తావులు ప్రజలకు తెలియునట్లు ప్రకటింపబడుచున్నవి వేయిల కొలది మొదలు సామాన్యుని వరకు యీ ఉద్యమము వ్యాపించినది స్వదేశీ దుకాణములు హెచ్చుగా స్థాపింపబడవలెను స్వదేశీ సమితులు స్వదేశీ వస్తువులు దొరకు తావులను బాగుగా ప్రకటించవలెను, బట్టలు బిస్కెటులు సబ్బులు సిరాలు సిగరెట్లు తోలుతో చేయు సరకులు వివిధమయిన మందులు మన దేశములో దొరకును వీనిని ప్రజలకు తెలియునట్లు పత్రికలలో ప్రకటించి అమ్మించుట యావశ్యకము వర్తకులుగల మాలిన ధరలు వేసి ప్రజలను బాధింపరాదు విద్యార్థులు ఉద్యమ మొక్కటే తోడ్పడవలెను ప్రజలు విదేశీవస్తువులను త్యజింపవలెను ఈ వస్తువులను లేకపోయినా మన దేశమునందే తయారు చేసుకొనవచ్చును ప్రతివారు స్వదేశిని అవలంబింపవలసి యున్నది నేనొక్కడను విదేశీ వస్త్రములు ధరించినచో నేమియని తలచుచో యితరులు పూడా మీదు ఆట్లే యనుకొన్నచో ఇందువలన చాల నష్టము కలుగును అందరును స్వదేశీయమవలంబించినచో జయము కలుగును అందరు విదేశీ ధరించుట వలన జయము కలుగునా? కావున ప్రతివారు స్వదేశీని అవలంబింపవలసిన దని కోరుచున్నాను

విఠలభాయి విడుదల: వల్లభాయికి శిక్ష

విఠలభాయిగారి విడుదల

దేశీయులకు వారి సందేశము

జనవరి ౭ వ తేదిన వి. జె. పటేలుగారు ఉదయము 8 ½ గంటలకు కోయంబత్తూరు సెంట్రిలు జెయిలునుండి విడుదల చేయబడిరి. అపుడు జిల్లా మేజిస్ట్రేటు ఎస్. హెచ్. స్లాటరుగారును జయిలుసూపరింటెండెంటుకర్నలు మెకునోచీగారును అచటనుండిరి పటేలుగారు మోటారుకారులో సి. వి. వెంకటరమణయ్యగారింటికి వెళ్లిరి. అచటనే బసయేర్పాటు చేయబడెను. కోయంబత్తూరు పౌరులును కాంగ్రెసువారును జెయిలుగుమ్మము వద్ద సదివరకే చేరియుండిరి పటేలుగారు చెరసాలలోనుండి యీవలకు రాగానే జయజయధ్వానములతో స్వాగతమొసగి పుష్పమాలలతో నింపివేసిరి

పటేలుగారి ప్రకటన

విఠలభాయి పటేలుగారు తొమ్మిది పౌనుల బరువు తగ్గిపోతిరనియు, చాల [illegible] నసితిలోనున్న

విఠలభాయి పటేలు

అనారోగ్యకారణమున వీరిని భారత ప్రభుత్వమువారు విడుదల చేసిరి.

నియు, జైలు డాక్టరులు వ్యాధిని సరిగ గుర్తింపజాలక పోయిరనియు, కనుక బొంబాయి కేగి అచట చికిత్సపొంద దలచితి ననియు, వాక్రుచ్చిరి ప్రస్తుత పరిస్థితుల గూర్చియు, జైలు అనుభవముల గూర్చి యిట్లు చెప్పిరి:—

స్వాతంత్ర్యమును బడయుటకు కష్టముల ననుభవించుటతో కూడిన మార్గమే ఉత్తమమార్గమను నమ్మకము నాకిప్పుడు బాగుగా స్థిరపడినది కావున ఎనిమిది నెలలనుండి దుర్భరకష్టముల ననుభవించుచు దేశీయులు కొంచమైన జంకకుండ సత్యాగ్రహమును కొనసాగించు చుండుటచే మన దేశ మిప్పుడెంత మాత్రమును బానిసదేశముగా నుండజాలదు. మన దేశ స్వాతంత్ర్యము కొరకు యథాశక్తి నీ కష్టముల ననుభవించుటకు నాకుగూడ నవకాశము లభించుటచే నేనింతకాలము జీవించియుండుట సార్థక మనియును నేను అదృష్టవంతుడననియును యిప్పుడు సంతసించు చున్నాను. నేను చెరసాలలో ప్రవేశించిన పిమ్మట నాకు చాల అగౌరవములును భిన్నములగు ననుభవములు

చాల కలిగినవి. కావున ముందు మనము అవలంబించ వలసిన పద్ధతినిగూర్చి నేనుకొన్ని ఆశయములను కలుగ జేసుకొన గలిగి యుంటిని. నాకు బాగుగా ఆరోగ్యము కలిగిన వెంటనే దానిని సరియైన రీతిని వెల్లడింప గోరెదను. ప్రస్తుతము నేను వ్యాపకములను వహింప దలచితిని.

సత్యాగ్రహ వార్తలు

సింధు రాష్ట్రములోని కాంగ్రెసు సంస్థలు

బొంబాయి ప్రభుత్వమువారు సింధు రాష్ట్రములోని [illegible] కాంగ్రెసు సంఘములు అక్రమ సంస్థలని ప్రకటించిరి

౮ సం॥ బాలుని అరెస్టు

లక్నోనగరమున నొక విదేశవస్త్ర వ్యాపారుల దుకాణము వద్ద పికెటింగు చేయుచున్నందుకు ౫ గురు వాలంటీరులు జనవరి ౫ తేదిన అరెస్టుచేయబడిరి వీరిలో వాల్గురు [illegible] సంవత్సరముల వయస్సుగల నొక బాలుకును, అయిదు సంవత్సరముల వయస్సుగల నొకబాలికయు నుండిరి వీరిగూర్చి ప్రజలు చాల పరితాపపడిరి పోలీసువారు వీరిని సాయంత్రము విడిచిరి మరునటిరోజు వీరు పికెటింగు చేయుటకు ప్రయత్నించగ పైనకొంతదూరములు తెసు కొట్లు మూసివేసిరి

పన్నుల నిరాకరణోద్యమము

పంచమహాల (గుజరాతు) జిల్లాలోని హాలోలు తాలూకాయందు పన్నుల నిరాకరణోద్యమము ప్రారంభింపబడినది. రైతులు గ్రామముల విడచి స్వదేశ సంస్థానముల యిలాకాలోనికి పోవుచున్నారు ప్రభుత్వమువారు నూతన తగు ప్రయత్నములను చేయుచున్నారు, వివిధ స్థలములలో పోలీసులుంచబడిరి

సదానందుగారికి శిక్ష

ఫ్రీప్రెసు జర్నలు సంపాదకులగు ఎస్ సదానందుగారికి క్రిమినల్ లా సవరణ చట్టము [illegible] సెక్షను ప్రకారము 3 నెలల విడిశిక్షయు, [illegible] జుర్మానాయు విధింపబడెను జుర్మానా చెల్లించనిచో మరియొక నెల శిక్ష పొందవలయును.

సదానందుగారు హైకోర్టులో అపీలుచేయగ న్యాయమూర్తులు దానిని [illegible] గీకరించిరి కనుక విడుదల కాజ్ఞ అయ్యెను

కమలా నెహ్రూగారు

కమలా నెహ్రూగారికి అలహాబాదు జైలునందిపుడు బి క్లాసునందే యుంచబడిరి అయినను వీరికి భోజనము ఇంటినుండి తెప్పించుకొనుటకు అనుజ్ఞ నొసగబడినది

ఆర్డినెన్సుల ఉల్లంఘనము

బంగాళ ప్రాంతీయ కాంగ్రెసు సంఘ కార్యదర్శిగు యశోదనందన గోస్వామిగారు [illegible] నవ॥ రవు వాల్గవ [illegible] యందన ఆర్డినెన్సులను ఉల్లంఘించుటకు ప్రయత్నించుటచే కలకత్తా నగరమునందు జనవరి [illegible] వ తేదిన అరెస్టు చేయబడిరి

మోతిలాలుగారు

పండిత మోతిలాలు నెహ్రూగారు కుటుంబముతో కలకత్తానుండి అలహాబాదుకు జనవరి [illegible] వ తేదిన వచ్చిరి

ధరావతుకోరుట

లాహోరునుండి ప్రకటింపబడు ఉర్దూ దైనిక పత్రికయగు వందేమాతరము నుండి రెండవ ప్రెసు ఆర్డినెన్సు (పత్రికాశాసనము) ప్రకారము ౫ వేల రూపాయిల ధరావతు కోరబడినది

రౌండుటేబిలు సభావార్తలు

క్రొత్త ఉపసంఘములు

జనవరి 3 వ తేదిన సమాఖ్య సంబంధ సంఘమువారు దేశరక్షణ ఉపసంఘమును, ఉద్యోగుల ఉపసంఘమును, నియమించిరి.

ముసల్మాను ప్రముఖుల అభిప్రాయము

భారత దేశమునందలి సుప్రసిద్ధ ముసల్మాను ప్రముఖులగు మహమ్మదాబాదు మహారాజా, సర్ అలీఇమాం, హసన్ ఇమాం, మున్నగువారలు ప్రత్యేక నియోజక వర్గములను నిరసించుచు రౌండు టేబిలు సభవారికి తంతి నంపిరి.

రీడింగు ప్రభువు సూచనలు

జనవరి [illegible] వ తేదిన ఫెడరలు స్ట్రక్చరు కమిటిలో నుపన్యసించుచు రీడింగు ప్రభువుగారు లిబరలు పక్షమువారి ఆశయములను వివరించిరి. కేంద్ర ప్రభుత్వమునందు బాధ్యత గూర్చి వివరించుచు దీనికై రెండు షరతు లవసరమనియు, అవి పరిపాలన విషయములో అన్ని సంఘముల వారికి తగిన రక్షణ యుండుట రాజ్యాంగ విధానము ఆచరణ యోగ్యముగ నుండుట యనియు, ప్రస్తుత సమయములో యేదోయొక విధమైన ద్వంద్వ ప్రభుత్వముండక తప్పదనియు, సైన్యమును విదేశవ్యవహారములను ప్రత్యేకముగ నుంచక తప్పదనియు సంస్థానాధీశుల వంశపారంపర్యములైన సంబంధములును, సామ్రాజ్యాధికారములును, కూడ ప్రత్యేక విషయములుగ నుంచ బడుననియు, తెలిపిరి.

అల్పసంఖ్యాకుల ఉపసంఘము

ముసల్మానులకును హిందువులకును సామరస్యము కుదురలేదు. షఫీగారి షరతులను మూంజిగారు నిరాకరించిరి.

సభా ఫలితము

ఫెడరలు స్ట్రక్చరు కమిటి పని జనవరి [illegible] వ తేది తో ముగిసినది. ఈ కమిటీకి అధ్యక్షులగు సాంకీ ప్రభువు జనవరి [illegible] వ తేది సోమవారము నాటికి నివేదిక సిద్ధమై కమిటి సభ్యుల కొసగ బడుననియు, మంగళవారమునాడు దీనిపై ఆలోచింప బడుననియు, జనవరి [illegible] వ తేది గురువారము నాడు ఈకమిటి నివేదిక రౌండుటేబిల్ మహాసభ వారికి సమర్పించ బడుననియు, తెల్పిరి. ఇతర ఉపసంఘముల నివేదికలు కూడ పై తేదివరకే సిద్ధమగును. ఇవి యన్నియు పరిశీలించిన పిమ్మట ప్రభుత్వము వారి యుద్దేశములు, వారి విధానమును, ప్రకటింపబడును. ఈ ప్రకారముగ పనులు జరిగిన రౌండు టేబిల్ మహాసభ కృషిఫలితము జనవరి [illegible] వ తేది వరకు వెల్లడియగును.

సర్ హైదరీగారు

వీరు రీడింగు ప్రభువుగారు సూచించిన సంరక్షణ సంపూర్ణముగ నొప్పుకొను చున్నామని తెల్పిరి.

స్థానిక వార్తలు

ప్లేగురిపోర్టు

హైదరాబాదు నగరములో బహుమజా ౧౭ వ తేది నుండి ౨౪ వ తేదివరకు ౧౦౬ గురు వ్యాధిగ్రస్తులై ౭౩ గురు మరణించిరి ౧౩౩౯ ఫ లో ౧౧౨ గురును ౧౩౩౮ ఫ లో ౨౩౨ గురును ౧౩౪౦ ఫ లో ౨౨౩ గురును వారమునకు మరణించిరి

ఇస్ఫందారు ౫ వ తేదిన ౧౮ మంది వ్యాధిగ్రస్తులై ౯ గురు మరణించిరి వ్యాధి ప్రారంభమయిన నాటి నుండి ౧౨౧౭ గురు వ్యాధిగ్రస్తులై ౭౮౭ గురు మరణించిరి, ప్లేగు క్యాంపులలో ౧౬౫౫౬ మంది నివసించుచున్నారు ౬౬౫౦౪ మందికి టీకాలు తీయబడినవి

సమాశ్వాసకసభ

నిన్న సాయంత్రము ౫ గంటలకు పుత్లీబావురీ యెదుట నున్న ఫయ్యాజ్ అలీ సా॥ కోఠీయందు మౌలానా మహమ్మదలీగారు కీర్తిశేషులగుటచే సంతాపము వెలిబుచ్చుటకుగాను మీరు అక్బరలీఖాన్ సా॥ బారెట్లా యాజమాన్యమున నొక సభ జరిగెను చౌధరీ దిగంబర దాసుగారు మౌలానాగారి జీవితము యొక్క విశేషములను తెలుపుచు మహమ్మదలీగారు దేశాభిమానులనియు ఇస్లాం మతమెడ అమితభక్తి కలవారలయుండిరనియు వాక్రుచ్చిరి తరువాత ఉస్మానియా కాలేజి ప్రొఫెసరుగు డాక్టరు ఖలీఫా అబ్దుల్ హకీం సా॥ ఉపన్యసించుచు మౌలానాగారి గుణగణములను వర్ణించిరి వారు హిందువులకును మసల్మానులకును ఐకమత్యము కలిగించుటకెట్లు ప్రయత్నించిరో వివరించిరి సానుభూతి తీర్మానంగీకరము సభ ౬ గంటలకు ముగిసెను.

(ఎచ్. ఎల్. ఎస్)

మహారాజా బహదురు

ప్రభుత్వ సభాధ్యక్షులగు మహారాజా సర్ కృష్ణప్రసాదు బహదురు యుద్యోగకాల సమితి గడదు రాబోవు జూన్ నెల వరకు(ఆరు మాసముల)కాలము శ్రీ నిజాం ప్రభువుగారు పెంచించిరి.

హడ్తాలు

గత బుధవారము నాటి ౧౧ గంటల నుండియు మౌలానా మహమ్మదలీ సా॥ మరణించుటచే సికిందాబాదు లో నహమ్మదీయుల దుకాణములన్నియు మూయబడెను.

[ఎచ్ ఎల్ ఎస్]

మొయినద్దౌలా క్రికెటు పందెము

ఈ క్రికెటు పందెము బుధవారమునుండి ప్రారంభమయ్యెను జనవరి ౬ వ తేది మంగళవారము నుండియే మొయినద్దౌలా కొలెని యుండెను కొన్ని సెంచరీలు ఒట్టు మొదాదునుండి రానలేదు అంతుచ బుధవారమునాడు మొయినద్దౌలా ఎలెవనుకు స్థానిక క్రికెటు క్లబులకు డి యెన్నికొనబడిన జట్టుకు పందెము, అట జరిగెను ప్రాంగు మొయినద్దౌలా జట్టువారు ప్రథమముగ బ్యాటింగుచేసి ౨౫౭ పరుగుల గావించిరి స్థానిక జట్టువారు ౯౩ పరుగుల చేసిరి రెండు ఇన్నింగునందున వీరే బ్యాటింగుచేసి ౯౫ పరుగుల చేసిరి మొత్తమున వీరి పరుగులు ౧౮౮ ఎప్పుడుకొన మొయినద్దౌలా జట్టు గెలుపొందెను.

నేను పెనమిరెడ్డి మొదటిదైనది ఇంగ్లండు విజయనగరము జట్టు హైదరాబాదు నిలుపువారు ఆడుచున్నారు, బ్యాడ్లు హైదరాబాదు మహారాజుగారు ఒడుసుచున్నాడు, విజయనగరము ఒకసారి ౧౦౦ మహారాజ ఒకమారుగాఁరు ఆడుటలేదు, వీరు హైదరాబాదు నందరుండగలరు

(ఎచ్ ఎల్. ఎస్.)

వేములవాడలో వితంతూద్వాహ చర్చ

వేములవాడయందు వితంతూద్వాహ శాలవనునూర్చి ఇస్ఫందారు ౫ వ తేదిన చర్చ జరిగెను పండిత రామశాస్త్రులు గారు ఇది శాస్త్రసమ్మతమని కొదిరి వాదించిరి దీనికి శ్రీనివాసరావు వకీలు గారు శాస్త్రాధారములతో గు జవాబొసగిరి. వివరములు రాబోవు సంచికలో (ప్రకటింపబడును

ఎచ్ ఎల్)

రాజా బహదురు

కృష్ణమాచార్యులు గారి ఉపన్యాసము

ఇస్ఫందారు ౪ వ తేది బుధవారము నాడు సాయంత్రము ౯½ గంటలకు వివేకవర్ధని థేటరు నందుసనాతనధర్మ సంస్థ పక్షమున పండిత కేశవరావుగారి అధ్యక్షతక్రింద వితంతూద్వాహము గూర్చి సభ జరిగెను. అందు మన శాసనసభ పూర్వపు కార్యదర్శులగు రాజాబహదురు కృష్ణమాచార్యులు గారువితంతూద్వాహము శాస్త్ర విరుద్ధమనిఉపన్యసించిరి. వారి యుపన్యాస సారాంశము క్రింద పొందుపరుచ బడుచున్నది:—

మన దేశమునందలి యువకులకు శాస్త్రములును, శ్రుతిస్మృతులును, కాలికాల మనుసరించిఅనవసరములైనవని అభిప్రాయము కలిగినది. ప్రస్తుతము మన శాసనసభయందు హిందూ వితంతువు లకు వివాహము చేసికొనుట కనుమతి నొసగునట్టి చిత్తుశాసనము ప్రవేశపెట్టబడినది. వివాహము చేసికొన్నగో వితంతువుకు అనుమతి నొసంగుట మాత్రమే ఈ చిత్తు శాసనము యొక్క అభిప్రాయము. కాని వితంతూద్వాహము ధర్మశాస్త్రములకు విరుద్ధము. శాస్త్రప్రకారము వివాహ మొక సంస్కారము. ఇది కరారునామా కాజాలదు. మతమునకును, వివాహమునకును అత్యంత సంబంధము కలదు. మత విషయముల లో జోక్యము కలిగించుకొనుటకు శాసనసభకే కాని ఈ చిత్తుశాసనము ప్రవేశపెట్టినవారికే కాని ఎట్టిఅధికారము లేదు. వలయున ఒక సభ్యుడు శాసన సభలో చిత్తుశాసనమును ప్రవేశపెట్టవలచిన, అతడు శాసనసభాధ్యక్షుని అనుమతిపొందవలయును అట్టి చిత్తు శాసనము మతమునకు వ్యతిరేకముగ లేకున్నచో ఈశాసనసభవారి ఆలోచనకు వచ్చును. కాని ఈ పద్ధతిప్రకారము చిత్తుశాసనము ప్రవేశపెట్టబడలేదు. ఒకవేళ ధర్మశాస్త్రములే కాని వేదములేకాని ఒప్పుకొనియున్నచోనిక చట్టము నేల ఏర్పాటు చేయవలయును? కలియుగమునకు పారాశరస్మృతియే ప్రాధాన్యమని శాస్త్రకారులు చెప్పియున్నారు. కాని పారాశరస్మృతిలో ఆచారకాండ ప్రాయశ్చిత్తకాండలే గలవు, వ్యవహార కాండ లేదు. కావున భర్త మృతిబొందినప్పుడు, దేశాంతరములకేగినపుడును, సన్యాసియైనపుడును, నపుంసకుడైనపుడును స్త్రీ మరల వివాహము చేసికొన వచ్చునని చెప్పిన విషయము ఆచరణకు యోగ్యము కాదు. ఈ చిత్తుశాసనము ప్రవేశపెట్టినవారు దీనిని ధర్మశాస్త్రముల ప్రకారము మున్నదనియు అనుచున్నారు కాని అది నిజముకాదు కనుక ఈ చిత్తుశాసనము ఆచరణ యోగ్యము కాదు. హిందూ వితంతువు లందరును, బాలవితంతువులు ను వయసు మీరినవారును— అందరును చక్కగా బ్రహ్మచర్యము నడపుచున్నారు. వారు వివాహముకోరుచున్నారనుట మానవప్ప విషయమగును.

(హైదరాబాదు న్యూసు సర్వీస్)

పారసీక చిత్రకళా ప్రదర్శనము

ఈ ప్రదర్శనము లండనునగరములో తెరువబడినది. ఇందు ౨౭ దేశములనుండి తెచ్చిన ప్రాచీన వస్తువులు ప్రదర్శింపబడినవి కొన్ని క్రీ పూ ౩౦౦౦ సంవత్సరముల నాటివి గలవు. ఈ ప్రదర్శనము నందు వస్తువుల విలువ నామమాత్రము యెనిమిది రూపాయలని తెలుపబడుచున్నది.

తారావడి పితూరి

బ్రిటిషు పటాలములు పితూరీదారుల పట్టుకొనుటకై ప్రయత్నించుచున్నారు. పితూరిదారుల నాయకుడు చంపబడెనను వార్త అసత్యమని ఖైదులో నుంచబడిన కొందరు పితూరిదారులనుచున్నారు. ఇతనిని పట్టుకొనిన వారికి ౫ వేల రూపాయిలు బహుమానమొసగబడునని ప్రకటింపబడెనని తెలుపబడుచున్నది. జనవరి ౬ వ తేదివరకు ౩౬గురు పట్టు కొనబడిరి, ౧౦౦ మంది పితూరీదారులు కంపత్తున్నదనున్న పోలీసుచౌకీపైబడి పహారాదారుని చంపుటకెన్నించిరి. పోలీసు ఇన్స్పెక్టరు భయపెట్టక బాహ్యమునకు వచ్చి తుపాకులు కాల్చిరి, పోలీసువారు తుపాకులు కాల్చుటచే ౭ గురు పితూరీదారులు మరణించిరి ౯ గురు గాయపడిరి. చాలమంది పితూరీదారులు పెగోజిల్లాలో దాగుకొనుచున్నారట

జనవరి ౭ వ తేది ఒకొకనుండి ౭౪ గురు ఖైదీలు రంగూనుకు ౫౦౦ మంది ఆరెస్టు చేయబడిరని తెలియుచున్నది

H. E. H TheNizam's State Railway

మహోఘనత హెచ్చించిన నిజాం స్టేటు రైల్వే

సింగరేణి కాలరీసు, భద్రాచలంరోడు

స్టేషనుల మిక్సుడ్ బండ్లు

౧౯౩౦ జనవరి ౧౫ వ తేదినుండి డోర్నకలు సింగరేణి కాలరీసు శాఖయందు ఒక మిక్సు బండి హెచ్చుగ నడుపబడును కాన ఈ బ్రాంచిపై నడచు రైలుబండ్ల కాలము దిగువ విధముగ నుండును:—

	౩౬	౩౭	౪౦
డోర్నకలు పో	౩-౩౦	౧౦-౧౫	౧౯-౨
సింగరేణి కాలరీసు రా	౯-౦	౧౧-౪౦	౨౦-౩౦

	౩౭	౩౯	౪౧
సింగరేణి కాలరీసు పో	౭-౦	౧౨-౩౫	౨౩-౦
డోర్నకలు రా	౮-౨౫	౧౩-౫౯	౦-౨౦

పై తేదినుండియే డోర్నకలు, భద్రాచలం స్టేషనుచందు నెం. ౪౨, ౪౩ మిక్సుబండ్ల కాలము దిగువ విధముగ నుండును.—

	౪౨ మిక్సు	౪౩ మిక్సు
డోర్నకలు పో	౯-౨౦	భద్రాచలంరోడు పో ౧౫-౨౦
భద్రాచలం రా	౧౧-౩౫	డోర్నకలు రా ౧౮-౩౫

రైలుబండ్ల రాకపోకల వివరముల గూర్చి స్టేషనుల యందంటించి యుండు కాలనిర్ణయ పట్టికలను చూడుడు.

(అనుమతిచే)

సికిందాబాదు ౮-౧-౩౦ } ఎచ్. ఇ. విలియమ్సు, ఛీఫ్ ట్రాఫిక్కు సుపరింటెండెంటు

Printed and Published by G. Ramakr...a Reddy at Golakonda Power Press, Hyderabad. Dn. Editor K. Barlakishna Rady.